విశాలాంధ్ర అనంతపురం

www.visalaandhra.com

కర్నూలు, గురువారం 27, జూన్ 2024

కోటంక సుబ్రమణ్యేశ్వర దేవాలయంలో జరిగిన చోరీ చేధించిన పోలీసులు

విశాలాంధ్ర-అనంతపురం: నలుగురు అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు... 16.261 కిలోల వెండి ఆభరణాలు, తదితరాలు స్వాధీనం చేసుకున్న గార్లదిన్నె %డ% సిసిఎస్ పోలీసులు జిల్లా ఎస్పీ గౌతమిసాలి ఆదేశాలతో ఈ వివరాలు మీడియాకు వెల్లడించిన అనంతపురం ప్రూరాల ఈనెల 20 తేదీ రాత్రి... గార్లదిన్నె మండలం కోటంక గ్రామ సమీపములో వెలసిన శ్రీ గుంటి సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయం తాళాలు పగులగొట్టి స్వామి వారికి చెందిన సుమారు 16 కేజీల వెండి ఆభరణములు, 8 తులాల బంగారు ఆభరణములు మరియు రెండు హుండీలు పగులగొట్టి రూ.15000/- నగదు ను గుర్తు తెలియని దొంగలు చోరీ చేశారు. అలాగే సీసీ కెమెరాలకు సంభందిచిన హార్డ్ డిస్క్ ను కూడా ఎత్తుకెళ్లారు. చోరీకి గురైన మొత్తము సొత్తు విలువ రూ.16,55,000/- ఉంటుంది. ఈ చోరీ ఘటనపై గార్లదిన్నె పోలీసులు కేసు నమోదు చేశారు. 1) సి. పవన్ కుమార్,. వయస్సు 29 సం ,, లు, తురకలపట్నం గ్రామం, రొద్దం మండలం, శ్రీ సత్యసాయి జిల్లా, 2) ఆవుల రాము ఏ యెరికల రాము వయస్సు 50 సం., ఎం ఎం ఎస్ మీదికి తండా, సి కె దిన్నె మండలం, కడప జిల్లా, 3) వెంకట రమణ వయస్సు 47 సం.,కొత్త మదరమ్ గ్రామం, ఒంటిమిట్ట మండలం కడప జిల్లా, 4) ఇ. శ్రీనివాసులు, వయస్సు 35 సం., బాల కృష్ణ నగర్, కడప టౌన్, ప్రస్తుతం అరెస్టయిన ముఖ్య నిందితుడైన సి.పవన్ కుమార్ కర్నాటక లోని కోలాల, కొరటగేరీ, వట్టణాయక్ హళ్లి, కడప జిల్లా లింగాల, సిద్దవటం పోలీసు స్టేషన్లలో దేవాలయాల దొంగతనాల కేసులలో నిందితుడిగా ఉన్నాడు. ఆవుల రాము పై ప్రకాశం జిల్లా మద్రిపాడు పోలీసుస్టేషన్ లో గంజాయి కేసు ఉంది. సుబ్రమణ్యేశ్వర స్వామి మూల విరాట్ కు ధరింపజేసే రూ. 13 లక్షల విలువ చేసే 16.261 కేజీల వెండి ఆభరణాలు, నాలుగు బంగారు తాళిబొట్లు, రెండు ద్విచక్ర వాహనాలు, నగదు రూ.2500/-, నేరానికి ఉపయోగించిన ఐరన్ రాడ్, కట్టర్, కట్టింగ్ ప్లేయర్ మరియు క్యాటర్ బాల్ , సీసీ కేమరాల హార్డ్ డిస్కు స్వాధీనం ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని... వెంటనే ఛేదించాలని జిల్లా ఎస్పీ గౌతమిసాలి ఆదేశించారు. అనంతపురం రూరల్ డీఎస్పీ బి.వి.శివారెడ్డి పర్యవేక్షణలో శింగనమల సీఐ శ్రీధర్, సీసీస్ సీఐ ఇస్మాయిల్, గార్లదిన్నె ఎస్సై గౌస్ ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలు దిగాయి. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు అహర్నిశలు శ్రమించి సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి దొంగతనము చేసిన నిందితులను బుదవారం ఉదయం అరెస్ట్ చేశారు. చోరీ జరిగిన ఐదు రోజుల్లో కేసును ఛేదించి చాకచక్యంగా నిందితులను అరెస్ట్ చేసి చోరి సొత్తును స్వాధీనం చేసుకొన్న సి.ఐ లు వి శ్రీధర్, ఇస్మాయిల్, ఎస్సై గౌస్ ఆధ్వర్యంలో హెచ్ సి ఫిరోజ్ సాహెబ్, ఎం .దివాకర్, హెచ్ సి ప్రసాద్, పీసీ దేవ్లా నాయక్, హెచ్ సి ఎస్ చంద్ర శేఖర్, శ్రీధర్ పాణి, మల్లికార్జున, శ్రీనివాసులు, పీస్ రంజిత్ కుమార్, బాలకృష్ణలను జిల్లా ఎస్పీ గౌతమిశాలి అభినందించారు.

గుంతకల్లు సీపీఐ నాయకులు అబ్దుల్ వహాబ్ మృతి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: కమ్యూనిస్టు ఉద్యమ నాయకులు, కార్మిక సంఘం, విద్యార్థులకు, యుజనులకూ నిత్యము సహాయ సహకారాలు అందించే సిపిఐ గుంతకల్లు సీనియర్ నాయకులు అబ్దుల్ వహాబ్ (69)మంగళవారం తన స్వగృహంలో అనారోగ్యంతో మృతి చెందారు. వహాబ్ మృతి చెందారన విషయం తెలుసుకున్న గుంతకల్లు సిపిఐ నాయకులు, కార్యకర్తలు వందలాదిమంది వహాబ్ ఇంటికి చేరుకొని ఆయన మృతదేహానికి ఎర్ర జెండా కప్పి ఘనంగా నివాళలుర్పించారు. వహాబ్ నాలుగు దశాబ్దాల పాటు సిపిఐ నాయకులుగా గుంతకల్లు పట్టణ వాసులకు మంచి పరిచయ గల వ్యక్తి గా పేరు ప్రఖ్యాతులు సంపాదించు కొన్నాడని సిపిఐ గుంతకల్లు నియోజకవర్గ కార్యదర్శి వీర భద్రస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఏఐటీయుసి రాష్ట్ర నాయకులుగా కార్మికులకు సేవలందించారు. ఎస్ ఎఫ్, వై ఎఫ్ కార్యకర్తల పట్ల ప్రత్యేక అభిమానం కనబరిచే వారని సిపిఐ నాయకులు కొనియాడారు. రామకృష్ణ, జగదీష్ సంతాపము...సిపిఐ గుంతకల్లు నాయకులు అబ్దుల్ వహాబ్ అనారోగ్యంతో మృతి చెందారనే విషయం తెలియగానే దిగ్భ్రాంతికి గురైయామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ తెలిపారు. వహాబ్ మా కుటుంబ లభ్యలలో ఒకరిగా వుండే వారిని గత 40 సవంత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీ అన్ని ఉద్యమాల్లో కలసి పోరాటం చేసిన వ్యక్తి మృతి చెందడం సిపిఐ కి తీరని లోటన్నారు. వహాబ్ కు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు.

బీసీలకు టీడీపీతోనే న్యాయమన్నది మరోసారి నిరూపితం

విశాలాంధ్ర-రాప్తాడు: బీసీ సంక్షేమ, జౌళీ, చేనేతశాఖల మంత్రి కురుబ సవితకు మంత్రి పదవి వచ్చిన నేపథ్యంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత బుధవారం పెనుకొండకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. పరిటాల సునీతకు మంత్రిసవిత ఎంతో గౌరవంగా స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ బీసీలకు న్యాయం జరిగేది ఒక్క టీడీపీతోనేనని సవితకు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా ఇది మరోసారి నిరూపితమైందన్నారు.మహిళలకు సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. సవిత రాజకీయాల్లో ఎంతోకష్టపడి పైకొచ్చారని.. ఆమెకు సముచితమైన స్థానం దక్కిందన్నారు. ఆమె బీసీలకు, చేనేతలకు న్యాయం చేసే విధంగా పని చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

సాయంకాలం అవుతున్నా అందుబాటులోకి రాని డాక్టర్

సదరం క్యాంప్ లో వైద్యుని కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూపులు

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి సోమవారం సదరం సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారువారికి కేటాయించిన తేదీలలో శింగనమల సామాజిక ఆరోగ్య కేంద్రానికివచ్చి వారి దరఖాస్తులను పరిశీలించి ప్రతిసోమవారం అర్హులకు వికలత్వం సర్టిఫికెట్ ను మంజూరు చేయవలసి ఉంటుంది, అయితే డాక్టర్ నిర్లక్ష్యంతో వికలాంగులు సదరం సర్టిఫికెట్ కు వచ్చిన వారు డాక్టర్ కోసం ఎదురుచూసి పాడుగాపులు కాస్తూ కళ్ళు కాయలు కాసేలా సోమవారం సాయంకాలం వరకు ఎదురుచూసినా డాక్టర్ రాకపోవడంతో సుదూర ప్రాంతాల నుండి వచ్చిన వారు తీవ్ర నిరాశతో వెనుతిరిగి పోతున్నారు. తామంతా సదరం సర్టిఫికెట్ల కోసం అప్లై చేసుకున్నామని ఈ సోమవారం పరిశీలనకు రావాలని చూచించారని, అందుకు శింగనమల సామాజిక ఆరోగ్య కేంద్రానికి సోమవారం ఉదయం 9గంటల నుండి నిరీక్షిస్తున్నామని సాయంకాలం 4గంటలు అవుతున్నా సదరం సర్టిఫికెట్లు పరిశీలించవలసిన డాక్టర్ రాక అన్నం,నీళ్ళు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, సదరం డాక్టర్ సరైన సమయానికి రాక అనేక సోమవారాలు వాయిదా పడినిరీక్షించి నిరీక్షించి వెనుతిరిగామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, అంతేకాకుండా అసలైన వికలత్వం కలిగిన వారికి పర్సెంటేజ్ వేయకుండా, చేతులు తడిపిన వారికి పర్సంటేజ్ వేస్తూ అసలైన వికలాంగులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి అసలైన వికలాంగులకు సదరం సర్టిఫికెట్ మంజూరు చేయాలని, ప్రజలు కోరుతున్నారు.

ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ఎస్.కె ప్రభుత్వ, బాలురు మరియు బాలికల జూనియర్ కళాశాలలో 2022-24 విద్యా సంవత్సరంలో ఎంపీసీ మరియు బైపీసీ గ్రూపులలో కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన మహమ్మద్ ఖలీదు 835(బైపిసి), సి హరికృష్ణ 877 (ఎంపీసీ), మరియు బాలికల కాలేజీలో వి.హబ్బి 753(బైపిసి), ఎస్.రంజిత 901 (ఎంపీసీ)లకు ఒక్కొక్కరుకు రూ.5వేలు నగదు పురస్కారాలను బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో 1987-89 సంవత్సరం పూర్వపు ఎంపీసీ, బైపీసీ చదివిన విద్యార్థులు నగదు అందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ మమత హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను ప్రోత్సహించాలని పూర్వపు విద్యార్థులు ఆలోచించడం అభినందనీయం అన్నారు. పూర్వపు విద్యార్థులు ప్రస్తుతం ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న సాకే భాస్కర్, తాటికొండ వెంకట్ మాట్లాడుతూ ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పూర్వపు విద్యార్థులైన తాము రెండో సంవత్సరం కూడా నగదు పురస్కారాలు అందించడం జరిగిందన్నారు. సమాజంలో ఉన్నత స్థానం పొందాలంటే విద్యార్థుల దశనుంచే కష్టపడి చదువుకోవాలని తెలిపారు. ప్రస్తుతం ఉన్నత స్థానంలో ఉన్న ప్రతి ఒక్కరూ కూడా బాగా చదువుకొని ఆ స్థాయిలోకి రావడం జరిగిందని ఈఅంశాలను విద్యార్థులందరూ కూడా దృష్టిలో ఉంచుకొని ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ ను పూర్వపు విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం తో పాటు పూర్వపు విద్యార్థులు అయినా శశికళ దేవి, మాధవి లత, ఎన్ కృష్ణమూర్తి, జే. రామాంజనేయులు, ఆర్ విజయ, ఎస్ విశ్వనాథ చారి, జి. భీమ లింగ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : మండల కేంద్రమైన బొమ్మనహాళ్ లోని కస్తూర్భాగాంధీ బాలికల గురుకుల విశ్వవిద్యాలయంలో బుధవారం బాల్య వివాహాలు వారి సంక్షేమం, గృహహింస చట్టాల గురించి ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి, బొమ్మనహాళ్ తహశీల్దార్ రామాంజినమ్మ మాట్లాడుతూ బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని బాల్యవివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. బాలికలు ఉన్నత చదువులు చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని ఇళ్లలలో ఏవైనా హింసలు ఉంటే మీ ఉపాధ్యాయుల దృష్టికి, పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. లేదా టోల్ ఫ్రీ నంబర్ 1098 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

మేద ప్రైవేట్ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు సీజ్ చేసిన మండల విద్యాశాఖ అధికారులు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ :మండలంలోని మేధా పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, విద్యార్థుల యూనిఫాం, బెల్టులు అమ్ముతున్నారని తెలుసుకొని విద్యార్థి సంఘాలు బుధవారం వెళ్లి మేధా స్కూల్లో ఉన్నటువంటి పాఠ్యపుస్తకాల గదులు సీజ్ చేయించడం జరిగింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జీవో నెంబర్ 1లో విద్యార్థుల పాఠ్యపుస్తకాలు కావచ్చు..ప్రైవేట్విద్యా సంస్థల్లో టీచింగ్ చెప్పే ఉపాధ్యాయులు ఎలిజిబిలిటీ లేకపోయినా ప్రైవేట్ పాఠశాలలో రేకుల షెడ్డులో నిర్వహిస్తున్న అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు కావచ్చు ఇతర వస్తువులను పాఠశాల ఆవరణంలో అమ్మిన జీవో నెంబర్ యొక్క హక్కులలో వ్యతిరేకం కానీ ఇవేవీ పట్టనట్టుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు అమ్మడం రేకుల షెడ్డులో దాదాపు 200 మందికి పైగా విద్యార్థులకు విద్యను అందిస్తూ నిలువునా దోచుకుంటున్న మేధా స్కూల్ పై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు కూడా తెలియజేయడం జరిగింది వెంటనే రేకు షెడ్డులో విద్యార్థిని విద్యార్థులకు తరగతులు నిర్వహించకుండా ఇతర చోట్ల తరగతులు నిర్వహించాలని తెలియజేస్తున్నాము రేకు షెడ్లో విద్యుత్ ఉండడం వాన వస్తే అది ఇనుప కాబట్టి విద్యుత్తు సోకే అవకాశం అధికంగా ఉంటుంది విద్యార్థుల జీవితాలను అలోచించి ఈ సంవత్సరం నుంచి కూడా తరగతులు నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరించడం దుర్మార్గం ఇకనైనా మేధా స్కూల్ పై చర్యలు తీసుకొని అధిక ధరలకు పాఠ్యపుస్తకాల కావచ్చు బ్యాగులు కావచ్చు ఫీజులు కావచ్చు నియంత్రించాలని విద్యాశాఖ అధికారులకు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాలయాల్లో నిజంగా అర్హులైన వారికి ప్రవేశం కల్పించాలి-జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్

విశాలాంధ్ర-అనంతపురం: సమాజంలోని అట్టడుగు వర్గాలకు చెందిన కుటుంబాల్లోని పేద పిల్లలకు విద్యా పథకాల అమలులో విద్య, సాంఘిక సంక్షేమ అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్ ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో రెసిడెన్షియల్ పాఠశాలల అడ్మిషన్లు, అదనపు తరగతి గదులు, రైట్ టు ఎడ్యుకేషన్, తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణంగా జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల కన్నా వివిధ సంక్షేమ శాఖల గురుకుల పాఠశాలలు, కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో చదువుకునేందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారని, వాటిలో వసతి కూడా అక్కడే ఉండడం అందుకు కారణం అన్నారు. ముఖ్యంగా అనాథలు, నిరుపేదలు, ఇతర అట్టడుగు వర్గాలకు చెందిన పిల్లలను ఈ విద్యాలయాలు ఎంతగానో ఆదుకుంటున్నా యన్నారు. విద్యాలయాల్లో నిజంగా అర్హులైన వారికి ప్రవేశం కల్పించాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రాధాన్యత ఇస్తూనే మిగిలిపోయిన సీట్ల విషయంలో నిజంగా అవసరమైన వారికి సీట్లను కేటాయించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఇందుకోసం జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి నేతృత్వంలో డిఇఓ, సాంఘిక సంక్షేమ శాఖ జెడి, ఇతర సంక్షేమ శాఖ అధికారులందరితో ఒక సమన్వయ కమిటీని జిల్లా కలెక్టర్ రూపొందించారు. ఈ కమిటీ ప్రస్తుతం ఆయా విద్యాలయాల్లో మిగిలిపోయిన సీట్లకు అర్హులను ఎంపిక చేయడంతో పాటు ప్రతినెలా సమావేశమై ప్రగతిని సమక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా వివిధ విద్యాలయాల్లో సీట్లు కోరుతూ అర్జీదారులు జిల్లా కేంద్రం వరకు రావాల్సిన అవసరం లేదని, మండల కేంద్రాల్లోనే అర్జీలను తీసుకొని సమన్వయ కమిటీకి పంపాలని, వాటిపై అర్జీలు వచ్చిన 24 గంటల్లో సమన్వయ కమిటీ నిర్ణయం తీసుకోవాలని సూచించారు. మెరిట్ లిస్ట్, ప్రొసీజర్ ప్రకారం సీట్ల కేటాయింపు చేయాలన్నారు. ఇప్పటికే ఆయా విద్యాలయాల్లో సీట్లు వచ్చిన వారికి 24 గంటల్లోపు ఫోన్ చేయాలని, విద్యాలయాల్లో చేరతారా లేదా అని అడిగి తెలుసుకోవాలని, వారం రోజుల్లోపు సీట్లు పొందిన విద్యార్థులు విద్యాలయాల్లో చేరాలని తెలపాలన్నారు. అన్ని విద్యాసంస్థలతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలన్నారు. ఆయా పాఠశాలల్లో మనబడి నాడు - నేడు కింద అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టాలని, సమస్య ఎక్కడ ఉంది అనేది తెలుసుకొని వివరాలను అందించాలన్నారు. విద్యార్థులకు స్టూడెంట్ కిట్లు త్వరగా అందించాలన్నారు.

జిల్లాను హరిత అనంతగా తీర్చిదిద్దాలి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లాను హరిత అనంతగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక జూనియర్ కళాశాలలో చెట్లు నాటే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెలలో 100 కిలోమీటర్ల దూరంలో లక్ష మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. మొక్కల పెంపకం కార్యక్రమం ఈరోజు నుంచి మొదలు కావడం జరిగిందన్నారు. ముఖ్యంగా నగరం లో చెట్లు, మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించామని, ప్రతి మైదానం, వీధుల్లోమొక్కల పెంపకం జరుగుతోందన్నారు. మొక్కలపెంపకం చేపట్టడంతో పాటు ఈ ఏడాది విశేషంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా దత్తత ఇవ్వడం జరుగుతోందని పేర్కొన్నారు. మొక్కలు నాటి వాటిని పోషిస్తామని ప్రతిజ్ఞ తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. నగరంలో నాటిన చెట్లను సంరక్షించేందుకు వార్డుల వారీగా బాధ్యత గల అధికారులు నియమించాలన్నారు. జూనియర్ కళాశాల ఆవరణ మొత్తం మొక్కలు పెంపకం చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ నగరంలో మొక్కల పెంపకాన్ని విజయవంతం చేయాలన్నారు. నగర ప్రజలంతా బాధ్యత తీసుకొని మొక్కల పెంపకం చేపట్టాలని సూచించారు. ఇంతకుముందు ఎన్నో చెట్లను కొట్టివేయడం జరిగిందని, వాటిని తిరిగి పెంచేందుకు నగర ప్రజలు ముందుకు రావాలని, విస్తృతంగా మొక్కల పెంపకం చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా జూనియర్ కళాశాల ఆవరణలో టెబుబియా రోజియా, స్పెథోడియా కంప్యాన్యులేటా చెట్లను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే నాటారు.మొక్కలు నాటి వాటిని ప్రిన్సిపాల్, లెక్చరర్లకు దత్తత ఇస్తూ సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా హరిత అనంత కోసం మనమందరం కలిసి పాటుపడదామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయ భాస్కర్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, అడిషినల్ కమిషనర్ శ్రీహరిబాబు, హార్టికల్చర్ ఏడీ లక్ష్మీప్రసన్న, డీవిఈవో వెంకటరమణ నాయక్, ప్రిన్సిపాల్ రఘునాథరెడ్డి, లెక్చరర్లు నారాయణరెడ్డి, అక్బర్, లోకేష్, మధుసూదన్ రెడ్డి, నగేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలోని భవనాలు తొలగించి.. విద్యార్థుల ప్రాణాలను పరిరక్షించండి

విశాలాంధ్ర-తాడిపత్రి: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణంలోని యల్లనూరు రోడ్డు రెడ్డివారిపాలెంలోని గొల్లపాలెం, శ్రీకృష్ణుని దేవాలయం వద్ద ఉన్న సివి రామన్ జూనియర్, డిగ్రీ కళాశాల రెసిడెన్షియల్ బిల్డింగు శిథిలావస్థలో ఉంది. ఈ బిల్డింగు తొలగించి ఆ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల,దీనిపక్కనే ఉన్న నారాయణ కళాశాల విద్యార్థుల, బిల్డింగ్ చుట్టూ ఉన్న ప్రజల ప్రాణాలు రక్షించాలని తెలుగుదేశం కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ కు వైస్ చైర్మన్ రహీం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సివి రామన్ కళాశాల చుట్టుపక్కల ప్రాంత ప్రజలు కళాశాలలోని బిల్డింగు సిమెంటు స్లాబు, కిటికీల, వాకింద్ల వద్ద సిమెంట్ పెచ్చు లుడుతోందని బిల్డింగు ప్రమాదం అంచుల్లో ఉంది. దీన్ని తొలగించి విద్యార్థుల, తమ ప్రాణాలను రక్షించండి సివి రామన్ కళాశాల యజమాన్యానికి ఎన్నిమార్లు చెప్పాము. కానీ సివి రామన్ కళాశాల వారు పట్టించుకోవడం లేదు. దీంతో మున్సిపల్ కార్యాలయానికి ఫిర్యాదు చేశామని ప్రజలు చెప్పారు. సివి రామన్ కళాశాలయాజమాన్యం మున్సిపాలిటీ నిబంధనలకు విరుద్ధంగా బిల్డింగ్ నిర్మించారు. బిల్డింగ్ నిర్మాణం కొరకు జిప్లస్ టు పర్మిషన్ తీసుకుని, నాలుగు అంతస్తులు బిల్డింగ్ నిర్మించారన్నారు. ఈ బిల్డింగును ఆర్అండ్బి అధికారులు కూడా పరిశీలించి బిల్డింగు శిథిలావస్థలో ఉందని దీన్ని తొలగించాలని మున్సిపాలిటీకి తెలియచెప్పారు. విద్యార్థులు బిల్డింగ్ కెపాసిటీకి మించి విద్యార్థులున్నారు. దీంతో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, నారాయణ కళాశాల విద్యార్థులు, చుట్టుపక్కల నివసించే ప్రజలు భయ భ్రాంతులతో నివసిస్తున్నారు. ప్రాణాలు పోయిన తర్వాత ఎన్ని చర్యలు చేపట్టిన శూన్యమేనని, వెం టనే బిల్డింగ్ తొలగించడానికి చర్యలు చేపట్టి విద్యార్థుల, ప్రజల ప్రాణాలను పరిరక్షించాలని అధికారులను కోరారు. కౌన్సిలర్లు అరుణ, జింక లక్ష్మీదేవి, వారాధి సురేష్, మల్లికార్జున, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

డయేరియాతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-ఉరవకొండ:మండలం చిన్న ముష్టూరు గ్రామానికి చెందిన కురుబ నాగేంద్ర (75) అనే వ్యక్తి డయేరియాతో బాధపడుతూ బుధవారం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. రెండు రోజులుగా నాగేంద్ర వాంతులు, విరోచనాలతో బాధపడుతున్నారని ఉదయం చికిత్స కోసం ఉరవకొండ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే సంఘటన జరిగిన వెంటనే డాక్టర్ మనోజ్ఞ ఆధ్వర్యంలో వైద్య బృందం గ్రామాన్ని సందర్శించి డయేరియా కేసులపై సర్వే చేశారు.

ప్రజా సమస్యలు ప్రస్తావనకు వచ్చేనా..!

సర్వసభ్య సమావేశం నామ మాత్రమేనా..?

విశాలాంధ్ర-శింగనమల: మండల వ్యాప్తంగా ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు మూడు మాసాల కొకసారి మండల సర్వసభ్య సమావేశాలు ఆనవాయితీగా జరగాలి.. అయితే అందుకు విరుద్ధంగా నామ మాత్రంగా, ప్రజా ప్రతినిధులు అధికారులు, సర్వసభ్య సమావేశంలో కూర్చొని, ప్రజా సమస్యలు ప్రస్తావించకుండా చుట్టపు చూపుగా జరుగుతున్న సర్వసభ్య సమావేశాలు ఎందుకని, అందుకు ప్రజాధనం వృథాగా ఆవిరై పోతోందని, ప్రజల చర్చించుకుంటున్నారు, మండల వ్యాప్తంగా అనేక సమస్యలు ఉన్నా అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని ఆ దిశగా పయనించలేదని, ప్రజలు వాపోతున్నారు, గతంలో జరిగిన సమావేశాలు అన్నీ తూతూ మంత్రంగానే జరిగాయని, ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా సాగలేదని ఈసారైనా ప్రజా సమస్యలు ప్రస్తావిస్తారో! లేదో! వేచి చూడాల్సిందే మరీ అంటున్నారు ప్రజలు.

పైప్ లైన్ పగిలిన పట్టించుకోని పంచాయతీ సిబ్బంది

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని హాస్పిటల్ కాలనీలో పైప్ లైన్ పగిలినా వాటిని బాగు చేయడంలో పంచాయతీ సిబ్బంది పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నట్లు కాలనీ వాసులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయం పంచాయితీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి నా ప్రయోజనం లేదని,వారం పది రోజులు గడిచినా పట్టించుకోలేదన్నారు. పైప్ లైన్ పగిలి నీరు తమ నివాస గృహాల్లోని చేనేత మగ్గం గుంతలలో నీరు నిలబడడంతో మగ్గం పని చేసుకోవడానికి ఇబ్బందిగా ఉందన్నారు. పంచాయతీ సిబ్బందికి, అధికారులకు, నాయకులకు చెప్పుకున్నా కూడా పట్టించుకునే నాథుడే లేదని తమ ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా పగిలిన పైపులైన్ మరమ్మత్తులు చేపట్టి చుట్టుపక్కన ఉన్నవాళ్లకు ఇబ్బంది కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కాలనీ వాసులు కోరారు.

అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి

విశాలాంధ్ర-జెఎన్టియుపి: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో గడచిన ఐదేళ్లల్లో జరిగిన అవినీతి అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, అధికార ప్రతినిధి నరసింహ, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు గుత్తా ధనాంజయ నాయుడు బుధవారం వీసీకి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అక్రమాల వెనక ఉన్నత అక్రమాల వెనక ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ ఆచార హేమచంద్రరెడ్డి ప్రమేయంతో జరిగాయని పేర్కొన్నారు. ఎస్కేయూ, జేఎన్టీయూలో జరిగిన అవినీతిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని త్వరలోనే నిజాలు వెలుగులోకి వస్తాయన్నారు. వర్సిటీ నాయకులు సురేంద్ర, అనిల్ ఓబల్ రెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

మొక్కలు నాటిన పూర్వపు విద్యార్థులు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ఎస్.కె ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1987-89 సంవత్సరంలో ఇంటర్మీడియట్ చదివిన పూర్వపు విద్యార్థులు కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ మమత హాజరయ్యారు. సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పూర్వపు విద్యార్థులు ప్రతిసంవత్సరం కళాశాలకు వచ్చి వారి యొక్క జ్ఞాపకాలను పంచుకొని ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. కళాశాలలో చదివిన పూర్వపు విద్యార్థులు అందరూకూడా ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. పూర్వపు విద్యార్థులు సాకే భాస్కర్, శశికళ దేవి, మాధవిలత, వెంకట్, కృష్ణమూర్తి, రామాంజనేయులు, విజయ, విశ్వరూప చారి, భీమలింగ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

పరిశ్రమలకు సీపీఐ వ్యతిరేకం కాదు..రైతుల పంట పొలాలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: పరిశ్రమలకు సీపీఐ వ్యతిరేకం కాదు.. ఆ పరిశ్రమల నుండి వచ్చే కాలుష్యం కారణంగా వేలాదిమంది రైతుల పంట పొలాలకు పెట్టిన పెట్టుబడి రాక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారనీ, యాజమాన్యం, ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదని సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. దెబ్బతిన్న పంట పొలాల రైతులను ఆదుకోవాల్సింది పోయి, పరిశ్రమల యాజమాన్యం వైపే మొగ్గు చూపుతూ వారికి వత్తాసు పలకడం ఎంత వరకు సమంజసమన్నారు. పంట నష్టపోయిన రైతులకు కేవలం రూ.1500లోపు మాత్రమే చెల్లించడం అత్యంత దారుణమన్నారు. ప్రతి ఏడాది ఎలాంటి ఆంక్షలు లేకుండా ఎకరానికి రూ.30 వేలు నష్ట పరిహారం చెల్లించాలన్నారు. నష్టపోయిన రైతుల పక్షాన సీపీఐ తీవ్రస్థాయిలో ఆందోళనలు చేపట్ట నుందని బాధిత రైతులకు హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ స్పందించకపోతే సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయాన్ని బాధిత రైతులతో కలిసి ముట్టడించేందుకు తాము సిద్ధమన్నారు.పరిశ్రమల నుండి వెలువడే దుమ్ముదూళి కారణంగా పంటపొలాలు పూర్తిగా దెబ్బతింటున్నాయనీ, రైతులకు తీరు అన్యాయం జరుగుతోందని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ రాయదుర్గం తాలూకా సీపీఐ కార్యదర్శి నాగార్జునలు ఆరోపించారు. బుధవారం ఫ్యాక్టరీల పరిసరాల ప్రాంతాల్లోని పంట పొలాలను స్థానిక రైతులతో కలిసి పరిశీలించారు.ఈ పరిశ్రమల కాలుష్యంతో పంట పొలాలు దెబ్బతింటున్న పరిహారం ఇవ్వడంలో ఫ్యాక్టరీల యజమాన్యం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. ఎకరాకు రూ.30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులపై మీరు సరైన న్యాయం చేయగలరని కోరుచున్నాము. సిపిఐ తాలూకా కార్యదర్శి నాగార్జున, గురుస్వామి, కనేకల్ మండల కార్యదర్శి గౌస్పీర్, దుర్గాన్న, తిప్పేస్వామి, కొట్టేసి, నరసింహులు, ప్రశాంత్ రెడ్డి, రైతు సంఘం తాలూకా కార్యదర్శి తిప్పే స్వామి, రైతు సంఘం శర్మాస్వలి, బషీర్, రైతులు వాశీరప్ప, రామాంజనేయులు, హనుమంతప్ప, మంజునాథలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 27, జూన్ 2024

ఏఐటీయూసీ ఆటో యూనియన్ ఏర్పాటు

విశాలాంధ్ర-హిందూపురం: పట్టణంలోనిఏఐటీయూసీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నూతన ముబారక్ ఆటో యూనియన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు చౌలురు రవికుమార్, పట్టణ కార్యదర్శి మారుతిరెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ హిందూపురంలో రహమత్పురంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాట చేసిన ముబారక్ ఆటో యూనియన్ ఏర్పాటు చేయడం అభినందించాల్సిన విషయమని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హిందూపురంలో పెద్ద ఎత్తున ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆటో యూనియన్‌లో ఏర్పాటు చేసి, ఆటో కార్మికులకు అండగా ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, పట్టణ ఆటోయూనియన్ అధ్యక్షులు సమీవుల్లా, కార్యదర్శి నౌషాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కమల్ భాష, సహాయ కార్యదర్శి జియావుల్ల ఉపాధ్యక్షులు రాహుల్ పాల్గొన్నారు. ముబారక్ ఆటో యూనియన్ కమిటీ ఎన్నికనిర్వహణ అధ్యక్షులుగా దస్తగిరి, కార్యదర్శిగా ఇలియాజ్, కోశాధికారిగా బుడేన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఫారుక్, ఉపాధ్యక్షులుగా రఫిక్, ఔరంగాజేబు, అజమతుల్లా, సహాయ కార్యదర్శులుగా షహీద్, ఇమ్రాన్, కమిటీ సభ్యులుగా ఇర్షాద్, అబుబకర్, సిద్ధిక్ లను ఎన్నుకున్నారు. ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

ధర్మవరంలో జరిగిన ప్రతికబ్జాకి లెక్క చెప్పాల్సిందే..!

వైసీపీ నేతలకు ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ హెచ్చరిక

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరంలో జరిగిన ప్రతికబ్జాకి లెక్క చెప్పాల్సి ఉంటుందని, మేము అభివృద్ధి చేస్తామన్న భయంతోనే వైసీపీవాళ్లు విషయం చెబుతున్నారని తెలుగు దేశం పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు పట్టణంలోని వాటర్ ట్యాంకులు, అన్నాక్యాంటీన్లను మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్ తో పాటు వారు పరిశీలన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు స్వైర విహారం చేసిన చేసిందని ఇక మీ ఆటలు సాగనివ్వమని వారు హెచ్చరించారు. ధర్మవరంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను స్థితిగతులు వారే స్వయంగా పరిశీలించారు. కమీషనర్‌తో పాటు పలు ప్రాంతాల్లో పర్యటించి 28వ వార్డులోని వాటర్ ట్యాంకు, సిద్దయ్య గుట్టలోని సాయిబాబా వాటర్ ట్యాంకు, ఎల్పీ సర్కిల్లోని అన్నా క్యాంటీన్, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న అన్న క్యాంటీన్ కూడా వారు పరిశీలించారు. అమృత్ స్కీం కింద మంజూరైన పనులు ఎక్కడికక్కడ ఆగిపోవడంపై వారు ఆరా తీశారు. వెంటనే పనులు మొదలు పెట్టేలా చూడాలని అధికారులను వారు కోరారు. ఐదేళ్లుగా మూత పడ్డ అన్నా క్యాంటీన్లను పరిస్థితిని తాము స్వయంగా పరిశీలించడం జరిగిందని, అతి త్వరలో అన్నాక్యాంటీన్లు ప్రారంభం జరుగుతుందని తెలిపారు. టీడీపీపై కక్షతో ప్రజలకు పెట్టే భోజనాన్ని వైసీపీ ప్రభుత్వం దూరం చేయడంతో వారు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వార్డుల వారీగా సమస్యలు ఏమున్నాయి ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్న దానిపై సమీక్ష చేసుకొని, మంత్రి సత్యకుమార్ సహకారంతో వాటన్నింటినీ పూర్తి చేస్తామని తెలిపారు. ధర్మవరంలో ప్రశాంతత కోసం తాను కృషి చేస్తున్నానని ఇప్పుడు కూడా తాము ప్రశాంతతను కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం గౌడ్, పరిసే సుధాకర్, ఫణి కుమార్, టీడీపీ సీనియర్ నాయకులు, జూనియర్ నాయకులతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్టాఫ్ నర్సులు లేక రోగులకు ఇబ్బందులు

చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

విశాలాంధ-చిలమత్తూర్‌రూరల్: మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్సులు లేక రోగులకు ఇబ్బందులు కలుగుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు, మేజర్ పంచాయతీ కావడంతో ప్రతిరోజు వైద్య చికిత్సల కోసం సీజనల్ వ్యాధులు ప్రబలడంతో దాదాపుగా 150 మంది దాకా రోగులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్సలు చేసుకుంటున్నా విషయం విధితమే. అయితే స్టాఫ్ నర్స్ ఒక్కరే ఉండడంతో రోగులకు ఆ ఒక్క నర్సే ఇంజక్షన్ వేయాలి, సెలైన్ బాటిల్ ఎక్కించాలి, ఎమర్జెన్సీ డెలివరీ కేసులు చూడాలి..మందులు, సిరప్‌లు అందిస్తూ వాటిని వాడే విధానాలు తెలిపాలి..దీంతో సకాలంలో సేవలు చేయడంలో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసింది. కానీ ఈవిషయంలో సంబంధిత అధికారులు స్పందించకపోవడంలో ఆంతర్యం ఏమిటోనని, అక్కడికి చికిత్స కోసం వస్తున్న రోగులు చర్చించుకుంటున్నారు. దీంతో ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగులు ఆర్.ఎం.పి. డాక్టర్ల వద్దకు వెళుతూ డబ్బులు చెల్లించి చికిత్సలు చేయించుకుంటున్నారు. దీనిని ఆసరాగా తీసుకున్న ఆర్ఎంపీలు పెట్రేగిపోతూ సొమ్ము చేసుకుంటున్నట్లు సమాచారం. సంబంధిత అధికారులు స్పందించి ఇతర ఆరోగ్య కేంద్రంలో నర్సులను చిలమత్తూర్ ఆరోగ్య కేంద్రంలో నియమించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని నాలుగేళ్ళ నుండి ఇదే తంతు జరుగుతుండడం చూస్తుంటే విడ్డూరముగా ఉందని ప్రజలు చికిత్సల కోసం వస్తూ ఇబ్బందులు పడుతూ వాపోతున్నారు. ఈ విషయంపై డాక్టర్ తేజస్విని వివరణ కోరగా సమావేశంలో ఉన్నాను మరలా కాల్ చేస్తానని సమాధానం చెప్పి కట్ చేశారు. ఏది ఏమైనాప్పటికీ చిలమత్తూర్ ప్రభుత్వ వైద్యశాలకు స్టాఫ్ నర్సులు నియమించి, ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయంపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

చైర్మన్ వార్డులోనే నీటి సమస్య పరిష్కరించకపోతే ఎలా..

విశాలాంధ్ర-పుట్టపర్తి: స్థానిక రెండో వార్డు పెద్ద బజారులో తాగు నీటి సమస్య తీర్చాలని పలువురు మహిళలు మున్సిపల్ కార్యాలయం చేరుకొని బుధవారం మహిళలు కార్యాలయం ముందు బైఠాయించి నీటి సమస్య తీర్చాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబులపతి రెండో వార్డ్ కౌన్సిలర్‌గా ఉండి నీటి సమస్య తీర్చలేకపోయాడన్నారు. నాయకులు అధికారులు 10 రోజులుగా నీటి సమస్య ఉన్న పట్టించుకోలేదని మహిళలు మండిపడ్డారు. పదిరోజులుగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఉదయం లేచింది మొదలు సాయంత్రం వరకు పనులు మానుకొని బయట ప్రాంతానికి వెళ్లి నీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఇదే విషయాన్ని అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకువచ్చిన పట్టించుకోవడంలేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కరిస్తేగాని ఇక్కడి నుంచి కదిలేది లేదని భీష్మించుకు కూర్చున్నారు. కమిషనర్ అంజయ్య స్పందిస్తూ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు తాగునీటికి ఇబ్బందులు పడకుండా ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తామని చెప్పడంతో మహిళలు ఆందోళన విరమించారు.

కదిరి గేటు వద్ద గుంతలు పూడ్చివేత

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బత్తలపల్లి రోడ్డు కదిరి రైల్వే గేటు వద్ద రోడ్డుపై గల గుంతలు ఉండటంతో ప్రయాణికులు వాహనాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈరోడ్లు వర్షాకాలంలోమరి దారుణంగా మారుతున్నాయనిప్రజలు వాపోతున్నారు. ఈ విషయాన్ని స్థానిక నాయకు లు మంత్రి సత్య కుమార్ యాదవ్, టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకొని వెళ్లారు. స్పందించిన మంత్రి పరిటాల శ్రీరాములు ఆ గుంతలను తక్షణమే పూడ్చివేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ఆర్ అండ్ బి అధికారులు మంత్రి ఆదేశాల మేరకు జెసిబి సహాయంతో రోడ్డుపై పడి ఉన్న గుంతలను మట్టితో పూర్తి వేశారు. సంవత్సరాల తరబడి ఈ గుంతలతో ఎన్నో ఇబ్బందులు పడ్డామని, మంత్రి సత్య కుమార్ యాదవ్ పరిటాల శ్రీరామ్ స్పందించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు కూడా తెలియజేశారు. పట్టణములో ఏదైనా చిన్న సమస్య మొదలుకొని పెద్ద సమస్య వరకు పరిష్కారాలు ఇకనుంచి తప్పకుండా జరుగుతాయని పరిటాల శ్రీరామ్, మంత్రి సత్య కుమార్ యాదవ్ తరపున నాయకులు ప్రజలకు తెలియజేశారు.

వేరుశనగ పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర-గోరంట్ల: ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం జాన్సన్ కోఆర్డినేటర్ మరియు కే. రామ సుబ్బయ్య శాస్త్రవేత్త వేరుశనగ పొలాలు సందర్శించారు. అలాగే వేరుశనగ ప్రస్తుతం ఇత్తే దశ నుంచి ఊడ దిగే దశ వరకు ఉన్నదనీ, వేరుశనగ పంటకు శనగ పచ్చ పురుగు ఆశించడం జరుగుతుందన్నారు. దీని నివారణకు కెనాల్‌పాస్ 2 మి.లీ. లేదా క్లోరోఫైల్‌పాస్ 2.5 ఎం.ఎల్. నీటితో కలిపి పిచికారి చేయాలన్నారు. మొక్కలు అక్కడక్కడ చనిపోతున్నాయని వీటి నివారణకు ఎక్సకొనజల్ 2 మి.లీ. లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలన్నారు. మొక్కజొన్నలోనే ఎరువులు యాజమాన్యం చేయాలన్నారు. విత్తేముందు 50 కిలోల యూరియా, 150 కిలోల సింగల్ సూపర్‌ఫాస్ట్, 25 కిలోల పొటాష్ ఎరువులు వేసి విత్తనం పెట్టాలన్నారు. కత్తెర పురుగు రాకుండా పొలము చుట్టూ నాలుగు సాల్లు జొన్న లేదా సజ్జ వేసుకున్నట్లయితే కత్తెర పురుగు ప్రధాన పొలంలో తక్కువగా ఆశించాలన్నారు. కత్తెర పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజేట్ 80 గ్రాములు ఎకరానికి వాడాలన్నారు, పొలం సందర్శనలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ కూడా పాల్గొన్నారు.

చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా..!

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నగర పంచాయతీని చెత్తరహిత నగర పంచాయతీగా తీర్చి దిద్దడంలో తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. పెనుకొండ నగర పంచాయతీకి మంజూరైన చెత్త తరలించే యంత్రంకంపాక్టర్ రూ.45 లక్షల విలువ చేసే యంత్రం మంజూరు కావడంతో బుధవారం మంత్రి సవిత, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన నగర పంచాయతీలో పలు సమస్యలు నెలకొన్నందున వాటిని పరిష్కారానికి మున్సిపల్ శాఖ మంత్రితో మాట్లాడి నిధులు తెప్పించే బాధ్యత తీసుకుంటానన్నారు. గ్రీన్ సిటీగా అభివృద్ధి చేసేందుకు అందరూ కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. టీడీపీ అధికారంలోకి రావడానికి ప్రజలు పార్టీని ఆదరించారని, నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని మంత్రి తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టో చేయబోతున్నామని స్పష్టం చేశారు. మున్సిపల్ చైర్మన్ ఉమర్ ఫరూక్, వైస్‌చైర్మన్ సునీల్, కౌన్సిలర్లు, నగర పంచాయతీ కమిషనర్ వంశీకృష్ణభార్గవ, తహసీల్దార్ ఉదయశంకర్ రాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్కూలు క్రికెట్ కబాడీ టోర్నమెంట్ జూలై 22న

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని గుట్ట కిందపల్లి ఆర్డిటి స్పోర్ట్స్ గ్రౌండ్ లో ఆర్డిటి ఆధ్వర్యంలో జూలై 22 నుండి స్కూలు క్రికెట్, కబాడీ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని క్రికెట్ కోచ్ రాజశేఖర్ కబడి కోచ్ పృథ్వీ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జూలై 20 లోగా తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. విద్య, క్రీడలకు సమాన స్థాయిలో న్యాయం చేయాలని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రాథమిక దశ నుండే క్రీడాల పట్ల ఆసక్తి చూపేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. మరిన్ని వివరాలకు 99859 29285, 99664 92540 కు సంప్రదించాలని తెలిపారు. ఈఅవకాశాన్ని విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని తెలిపారు.

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతిఒక్కరూ మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరం ఉండాలని ధర్మవరం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ ఇన్స్పెక్టర్ గురుప్రసాద్ కోరారు. ఈసందర్భంగా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలతో కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. నేటి యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల విక్రయం, రవాణా వినియోగించే వారి సమాచారాన్ని డైల్ 100 లేదా టాస్క్ ఫోర్స్ సీఐకు సమాచారాన్ని అందించాలన్నారు. గంజాయి తదితర వాటి రవాణా కేసుల్లో యువవ ఒక్కసారి చిక్కుకుంటే అరెస్టుతో పాటు వారి భవిష్యత్తు కూడా అంధకారం అవుతుందని హితబోధ చేశారు. నిందితులపై నేరం రుజువైనట్లయితే పదేళ్లకుపైగా జైలు శిక్ష విధించే అవకాశం ఉందన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడే యువత శారీరక రుగ్మతలకు లోనై, జ్ఞాపకశక్తి, విచక్షణ, విజ్ఞత కోల్పోయి నేరాలకు పాల్పడుతూ దురదృష్టవశాత్తు కేసుల్లో నిందితులుగా మారుతూ తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవడం జరుగుతుందని వారు గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్‌బాబు, ప్రిన్సిపాల్ సురేష్‌బాబు, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రశాంతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కుళాయి రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు-అదనపు జిల్లా జడ్జి శైలజ

ప్రతిఒక్కరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-హిందూపురం : దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని సప్తగిరి కళాశాలలో మత్తు పదార్థాల నిషేధంపై జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సుకు జడ్జి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా జడ్జి మాట్లాతూ యువత అనుకుంటే ఏదైనా సాధించవచ్చుని, మత్తు పదార్థాలకు బానిసలు కావడంతో అటు ఆనారోగ్యంతో పాటు, ఇటు ఆర్థికంగా కూడా దెబ్బతినేస్థితికి పోయే అవకాశం ఉంటుందన్నారు. భారతదేశంలో ఉన్న యువసంపద ప్రపంచంలోని ఏ దేశంలోనూ లేదన్నారు. తల్లిదండ్రులను గౌరవిస్తూ వారి లక్ష్యాలను సాధించేందుకు, సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. చదువులో రాణిస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మంచి అలవాట్లను అలవర్చుకొని మంచి స్నేహితులతో సాంగత్యం చేయడం, సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. యువత ఆకర్షణలకు లోనుకాకుండా వాస్తవ జీవితాలను గ్రహించాలన్నారు. గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, శివశంకర్‌రెడ్డి, ప్రభుత్వ న్యాయవాది శ్రీనివాసరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, న్యాయవాదులు సుదర్శన్, సంతోషి కుమారి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌రహిత సమాజ నిర్మాణంలో యువతే కీలకం

విశాలాంధ్ర-పెనుకొండ: డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డ్రగ్స్ దుర్వినియోగం అక్రమ రవాణాపై డిగ్రీ కళాశాలలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని తయారు చేసే బాధ్యతను విద్యార్థి యువత తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కళాశాల ప్రిన్సిపల్ కేశవరావ్ అభిప్రాయపడ్డారు. స్థానిక పిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి, రెడ్ రిబ్బన్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణాపై కళాశాలలో జరిగిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసం గించారు. కార్యక్రమంలో కళాశాల యశోదరాణి, ఎన్‌సిసి ఆఫీసర్ హరిప్రసాద్, ఎన్ఎస్ఎస్ అధికారలు కాంతారావ్, రంగనాయకులు, అధ్యాపకులు శ్రీదేవి, సుజాత, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. తమవంతు బాధ్యతను తెలియ జేస్తూ ప్రతిజ్ఞ చేశారు.

బుక్కపట్నం: మాదకద్రవ్యాలను నిర్మూలించిబంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుందామని పుట్టపర్తి రూరల్ ఎస్సై కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. 26వ అంతర్జాతీయ మాదక ద్రవ్యాలవ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మం డల కేంద్రంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ రమణ, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తచెరువు: మత్తు పదార్థాల వాడకానికి యువకులు విద్యార్థులు ఇందుకు దూరంగా ఉండాలని. దిశ డీఎస్పీ శ్రీనివాసులు కోరారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ బాలుర, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలసి పోలీసులు, ఉపాధ్యాయులు పెనుగొండ రోడ్డు నుండి ర్యాలీగా వచ్చి పురవీధుల గుండా బ్యానర్లు, ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం నిర్వహించారు. రాజా రమేష్, సెర్ప్ సిఐ కన్నయ్య, ఉపాధ్యాయులు ఇర్షాద్‌వలి, ప్రభాకర్, జూనియర్ కళాశాల అధ్యాపకులు రవీందర్ రెడ్డి, చంద్రమౌళి, రాకేష్, మరియు పోలీసులు పాల్గొన్నారు.

ఓబుల దేవరచెరువు : అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవంపై విద్యార్థులకు బుధవారం ఎస్సై వంశీకృష్ణ అవగాహన కల్పించారు. ప్రపంచ వ్యాప్తంగా జూన్ 26న అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుం టారన్నారు. ప్రజలు మత్తు పదార్థాలకు అలవాటు పడ్డారంటే సమాజం తిరో గమనంలో పయనిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. వాటిని పకడ్బందీగా అరికట్టాడానికి యువత నడుం బిగించాలని ఎస్సై విద్యార్థులను కోరారు. అం దుకు స్వచ్ఛంద సంస్థలు, మీడియా సహకరించాలని ఎస్సై పిలుపునిచ్చారు.

నూతన చట్టాలపై అవగాహన సదస్సు-డీఎస్పీ శ్రీనివాసులు

విశాలాంధ్ర-ధర్మవరం: దేశవ్యాప్తంగా జూలై1వ తేదీ 2024 నుండి అమలు కానున్న కొత్త చట్టాలపై ధర్మవరం డివిజన్ పరిధిలోని కానిస్టేబుల్ స్థాయి నుండి సీఐ స్థాయి వరకు ఉన్నసాయినగర్ శ్రీషిరిడి సాయి బాబా కళ్యాణ మండపం లో డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఈ అవగా హన సదస్సులో ఆరుగురు శిక్షకులు కొత్త చట్టాలపై తెలిపారు. సాంకేతిక సాక్షాధారణ, సేకరణ, భద్రపరచు విధానం, సాంకేతిక వినియోగంపై వివరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పుట్టపర్తి జిల్లా ఐటి కోర్‌కి వారిచే అమలు కాబోతున్న కొత్త చట్టాలు, సిసిటిఎన్ ఎస్ అప్లికేషన్లో వచ్చిన అప్డేట్ గూర్చి, ఈ సాక్ష్య యాప్ గురించి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పితో పాటు సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్య బలోపేతం చేయాలి

విశాలాంధ్ర-పెనుకొండ: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పలువురు సంఘ సభ్యులు బీసీ వెల్ఫేర్ మరియు చేనేత జౌళి శాఖ మంత్రి సవితను వారి కార్యాలయం లో కలసి వారిని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని, పాఠశాల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేయగా మంత్రిసానుకూలంగా స్పందించారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ కుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, చంద్ర, జిల్లా గౌరవాధ్యక్షులు మాధవ, నరేష్, రాష్ట్ర కౌన్సిలర్ మల్లిఖార్జున మాజీ రాష్ట్ర కౌన్సిలర్ జవ్వాజి నాగరాజు, సంఘసభ్యులు పాల్గొన్నారు. పెనుకొండలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు మర్యాద పూర్వకంగా కలసి మంత్రికి బొకే అందించి శాలువాతో సన్మానించారు. డివిజన్ వ్యాప్తంగా విద్యాశాఖలోని సమస్యలు, పాఠశాల నిర్వహణపై మంత్రి విద్యాశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఉప విద్యాశాఖ అధికారి రంగస్వామి మరియు ఎంఈఓ-1, చంద్రశేఖర్ ఎంఈఓ -2 సుధాకర్, సెంట్రల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కవిత గుట్టురు, ప్రధానోపాధ్యాయులు నాగార్జునుడుతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్‌కి ధర్మవరం బాలికలు ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం ఆర్డిటి క్రికెట్ కోచింగ్ సెంటర్‌లో ప్రాక్టీస్ చేస్తున్న బాలికలు ఎస్.నాగజ్యోతి, పి.తేజుదీపిక అండర్-19 లో అనంతపురం జిల్లా నుండి సౌత్ జోన్‌కి ఎంపికైనట్లు క్రికెట్ కోచ్ రాజశేఖర్, పృథ్వీలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ టీం ఈనెల 28వ తేదీ నుండి జూలై 8వ తేదీ వరకు అనంతపురంలో జరిగే అండర్-19 సౌత్ జోన్ టోర్నమెంటులో పాల్గొననున్నట్లు తెలిపారు. అందరికీ స్పోర్ట్స్ అందించాలన్న ఉద్దేశంతో ఆర్డిటి స్పోర్ట్స్ సెంటర్ పనిచేస్తుందని తెలిపారు. రోజు ఉదయం 6 నుండి 7:30 గంటల వరకు.. సాయంత్రం 4:30 నుండి 6:30 వరకు ఆర్డిటి స్పోర్ట్స్ గ్రౌండ్‌లో ఉత్తమంగా శిక్షణతో పాటు క్రీడాకారుల బలం కోసం పోషక ఆహారం కూడా ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఆసక్తి గలవారు సెల్ నెంబర్ 99859 29285కు సంప్రదించాలని తెలిపారు.

నేడే హాకీ టోర్నమెంట్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ బాలుర క్రీడా మైదానంలో ఈనెల 27వ తేదీ నుండి 30వ తేదీ వరకు హాకీ ఆంధ్రప్రదేశ్ అండ్ హాకీ శ్రీ సత్యసాయి జిల్లా ఆధ్వర్యంలో 14వ సీనియర్ పురుషుల హాకీ టోర్నమెంట్ 27వ తేదీ మధ్యాహ్నం మూడున్నర గంటలకు ప్రారంభం అవునని హాకీ శ్రీ సత్యసాయి జిల్లా సహకార దర్శి ఎస్. అరవింద్ గౌడ్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ హాకీ కు పీఈటీలు, పిడీలు, సీనియర్ ప్లేయర్స్ కూడా హాజరవుతారని తెలిపారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ టిడిపి పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, ఆర్డిటి ప్రోగ్రాం ఆఫీసర్ మంచు ఫెర్రర్, ఆంధ్రప్రదేశ్ హాకీ సీఈవో నిరంజన్ రెడ్డి, ఇంటర్నేషనల్ ఎంపైర్ హాకీ ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రెటరీ గంధం హర్షవర్ధన్, తదితరులు పాల్గొంటారని తెలిపారు. కావున ఈ హాకీ జిల్లా పోటీలను విజయవంతం చేయాలని వారు తెలిపారు.

సమస్యలు పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని సమస్యలను పరిష్కరించడంలో అధికారుల కృషి ఎంతో అవసరమని టిడిపి ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మున్సిపల్ కార్యాలయం లో మున్సిపల్ అధికారులతో పరిటాల శ్రీరామ్ బిజెపి జిల్లా అధ్యక్షుడు సంధి రెడ్డి శ్రీనివాసులు పట్టణ అభివృద్ధి విషయంపై వారు సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో 40 వార్డుల్లో సమస్యలు పరిష్కరించే దిశగా కూటమి అధికారంలోకి వచ్చాక ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని తెలిపారు. అందుకే పట్టణంలో పలు వార్డులలో పర్యటించడం జరిగిందని పలు సమస్యలు మా దృష్టికి రావడం జరిగిందని తెలిపా రు. వార్డులో ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయన్న సమాచారాన్ని అధికారులకు తెలియజేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా పట్టణంలో చెత్త ఎక్కడపడితే అక్కడ వేయడం, డస్ట్ బిన్లు నిండిన వాటిని చెత్త తీసుకోలేకపోవడం, డ్రైనేజీ సమస్యలతో పాటు తక్షణమే పరిష్కరించాల్సిన వాటిమీద చర్చించడం జరిగిందని తెలిపారు. ఇందుకు స్పందన సంబంధించిన అధికారులు ఎప్పటికప్పుడు పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. గురువారం నుంచి చర్యలు అధికారులతో పాటు చేపడతామని మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్ హామీ ఇచ్చారు. ధర్మవరం పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా మార్చడం జరుగుతుందని మరోసారి పరిటాల శ్రీరామ్ తెలిపారు. పట్టణ ప్రజలు కూడా సహకరించాల్సిన బాధ్యత కూడా ఉందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE DHARMAVARAM

IA.196/2023 OS.NO.21/2023.

Between:-

N.Kollanna and-- Petitions/Plaintiffs
3. others

vs

S.Thippanna and -Respondents / Defendents
19. others

Notice to Defendant No.12
S.Subbarayudu
S/o Pedda Muthyalappa (Late)
Aged:54, Hindu
residing at Mustikovela (Village)
Chennekothapalli (Mandal)
Sri Sathya Sai (District)

పై నెంబర్ కేసులో రెస్పాండెంట్ అయిన మీహాజరు నిమిత్తము 08.07.2024వతేది ఉదయం10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వయంగా కానీ లేదా వకీలు ద్వారా కాని పైకోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపు కోవలెను. లేని యెడలపై కేసు మీపరోక్షమున తీర్మాణించెదరని తెలుపడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది: 08.07.2024

ఇట్లు

బి.మహేష్ అడ్వకేట్, ధర్మవరం

శ్రీసత్యసాయి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, గురువారం 27, జూన్ 2024

జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ తో కలసి కార్యాలయం పరిశీలన

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం: అనంతపురం జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న వైసీపీ కార్యాలయాన్ని మేము స్వాధీనం చేసుకుంటామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని హెచ్చెల్సీ కార్యాలయం సమీపంలో నిర్మాణంలో ఉన్న వైసీపీ కార్యాలయాన్ని టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ఇతర ముఖ్య నాయకులతో ఆయన పరిశీలించారు. కార్యాలయంకి ఎలాంటి అనుమతులు ఉన్నాయి ఎంత విస్తీర్ణంలో కడుతున్నారన్న అంశాలను స్వయంగా తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ రాజ్ మహల్ ను తలపించే విధంగా ప్రజా సొమ్ముతో వైసీపీ కార్యాలయాలు కడుతోందన్నారు. హెచ్చెల్సీ కార్యాలయ స్థలాన్ని కబ్జా చేసి ఇక్కడ క్వార్టర్స్, చెట్లు కూల్చి వేసి ప్రజల సొమ్ముతో అక్రమంగా పార్టీ కార్యాలయం నిర్మిస్తున్నారన్నారు. దీనికి మున్సిపల్, అహుడా అనుమతులు కూడా తీసకోలేదన్నారు. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో సుమారు 2వేల కోట్లు విలువ చేసే కార్యాలయాలు నిర్మించుకుంటున్నారని ఆరోపించారు. ఇవన్నీ కబ్జాలు చేసిన స్థలాల్లో నిర్మిస్తున్నారని అంతే కాకుండా ఎలాంటి అనుమతులు తీసుకోలేదన్నారు. అందుకే దీనిని త్వరలోనే స్వాధీనం చేసుకుంటామన్నారు. అనంతపురంలో రాంకీ సంస్థ ఆధ్వర్యంలో కార్యాలయం నిర్మిస్తున్నట్టు తెలుస్తోందన్నారు. అసలు రెండేళ్లుగా నిర్మాణం జరుగుతున్నా మున్సిపల్ అధికారులు కానీ, హెచ్చెల్సీ అధికారులు కానీ, అహుడా వారు ఎలాంటి నోటీ ఇవ్వలేదన్నారు. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ అక్రమ కట్టడాల కథ వెలుగులోకి వచ్చాయన్నారు. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో వైసీపీ కార్యాలయాల్ని స్వాధీనం చేసుకుని.. వాటిని ప్రభుత్వ కార్యాలయాలుగా మారుస్తామన్నారు.మా కార్యాలయాలకు అన్ని అనుమతులు ఉన్నాయి.. వెంకటశివుడు యాదవ్...అధికారం ఉంటే ఏదైనా చేయవచ్చనే ఉద్దేశ్యంతో వైసీపీ పాలన సాగిందని ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ వైసీపీ పార్టీ కార్యాలయాలేనన్నారు. మొత్తం అన్ని జిల్లాల్లో ఇలాంటి అక్రమ కట్టడాలున్నాయన్నారు. యధేచ్ఛగా ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా నిర్మాణాలు చేస్తున్నారన్నారు. గతంలో మేము మంగళగిరిలో కార్యాలయం నిర్మించుకుంటే ఆళ్ల రామకృష్ణా ద్వారా కోర్టులకు వెళ్లారన్నారని గుర్తు చేశారు కానీ మేము చేపట్టిన ప్రతి నిర్మాణం సరైందేనని కోర్టులు కూడా చెప్పాయన్నారు. కానీ వైసీపీ నాయకులు మాత్రం ప్రజల సొమ్ము దోచేసి కార్యాలయాల్ని నిర్మిస్తున్నారన్నారు. అందుకే త్వరలో వీటిని స్వాధీనం చేసుకుని ప్రజా అవసరాల కోసం వినియోగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు బుగ్గయ్య చౌదరి, ఆదినారాయణ, దేవెళ్ల మురళి, రాయల్ మురళి, క్లస్టర్ ఇంచార్జ్ వన్నూరప్ప, మాజీ కార్పొరేటర్లు వద్దే భవాని, రంగాచారి, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మీనరసింహ, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామి దాస్, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మీ నరసింహులు, తెలుగుదేశం పార్టీ నాయకులు టైలర్ సీనా, కృష్ణం రఘు, పూల బాషా, కడియాల కొండన్న,మైనార్టీ నాయకులు మున్వర్ భాష, సైపుద్దీన్, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్, ఓంకార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాఉద్యోగాలు క్రమబద్ధీకరణకు కృషి చేయండి

ఎమ్మెల్యే పరిటాల సునీతకు కేజీబీవీ కాంట్రాక్టు ఉద్యోగుల విజ్ఞప్తి

విశాలాంధ్ర–రాప్తాడు: గత కొన్నేళ్లుగా కాంట్రాక్టు ప్రాతిపదికన, తక్కువ వేతనాలతో పని చేస్తున్న తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల ఉద్యోగులు విజ్ఞప్తి చేశారు. రామగిరి మండలం వెంకటాపురంలో సునీతను కలిసేందుకు ఉద్యోగులు, సిబ్బంది, అనధికారులు, సామాన్య ప్రజలు, టీడీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆమెకు పుష్పగుచ్ఛాలు, శాలువాలు వేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు కూడా సునీతను కలిసి తమ సమస్యల్ని విన్నవించారు. రాష్ట్ర వ్యాప్తంగా 352 కె.జి.బి.వి. పాఠశాలల్లో పనిచేయుచున్న 4594 మంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరారు. గతంలో త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో వ్రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ, రోస్టర్ ప్రాతిపదికన కాంట్రాక్టు పద్ధతిలో మా నియామకాలు చేపట్టారన్నారు. ఆ తర్వాత పలు జి.ఓ.ల ద్వారా మినిమమ్ టైమ్ స్కేల్ అమలు పరిచారన్నారు. ఈ జీవోల ప్రకారం తమను కూడా చేర్చినప్పటికీ మినిమమ్ టైమ్ స్కేల్ ఇప్పటి వరకు అమలు కాలేదన్నారు. అందుకే తమకు ఎంటీఎం ఇవ్వడంతో పాటు ఉద్యోగాలను కూడా క్రమబద్ధీకరించాలన్నారు. దీనిపై ఎమ్మెల్యే సునీత సానుకూలంగా స్పందించి.. మీ సమస్యను సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

డిగ్రీ ప్రవేశాలను మాన్యువల్‌గా చేపట్టండి

విశాలాంధ్ర–ఉరవకొండ: ప్రస్తుత విద్యా సంవత్సరంలో డిగ్రీ ప్రవేశాలు కౌన్సిలింగ్ ద్వారా కాకుండా మాన్యువల్ గా చేపట్టాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వీసీ హుస్సేన్ రెడ్డి కి వినతి పత్రం అందించినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తరిమెల గిరి, సిద్దు తెలిపారు. బుధవారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ! డిగ్రీ ప్రవేశాలు గత ప్రభుత్వం ఆన్లైన్ కౌన్సిలింగ్ ద్వారా నిర్వహించడం వల్ల గ్రామీణ విద్యార్థులకు అవగాహన లేకపోవడం వల్ల తాము కోరుకున్న కాలేజీలో సీటు రాకుండా ఇబ్బంది పడ్డారని ఆన్లైన్ కౌన్సిలింగ్ వల్ల దూర ప్రాంతాల్లో సీటు వస్తే అక్కడ హాస్టల్స్ లేక ఇబ్బంది పడ్డారు. కొంతమంది విద్యార్థులు డిగ్రీ చదువును ఆపాల్సిన పరిస్థితి కూడా ఏర్పడిందనీ అన్నారు. కొంతమంది విద్యార్థులకు కౌన్సిలింగ్లలో సీట్లు రాక మేనేజ్మెంట్ కోటాలో వేలాది రూపాయలు ఖర్చుపెట్టి చదువుకుంటున్నారని మేనేజ్మెంట్ కోటాలో వసతి దీవెన, విద్యా దీవెన రాక విద్యార్థులు ఆర్థికంగా నష్టపోయారని అన్నారు. డిగ్రీ ఆన్లైన్ విధానం వల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలమంది విద్యార్థులు ఆర్థికంగా మానసికంగా నలిగిపోయారని అటువంటి పరిస్థితులు లేకుండా ఈసారి మాన్యువల్ పద్ధతిలోనే డిగ్రీ ప్రవేశాలు నిర్వహించేలా ఉన్నత విద్యా మండలికి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపించాలని కోరడం జరిగిందని ఈ విషయం మీద విసి హుస్సేన్ రెడ్డి సానుకూలంగా స్పందించి డిగ్రీ ప్రవేశాలు మాన్యువల్ గా నిర్వహించేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని వారి నిర్ణయం ప్రకారమే అడ్మిషన్ నిర్వహిస్తామని తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మారుతి, గణేష్, సాయికుమార్, వేణుగోపాల్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడకండి..అండగా ఉంటాం

విశాలాంధ్ర–శింగనమల: టీడీపీ కార్యకర్తల దాడిలో గాయపడి అనంతపురం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వైస్సార్సీపీ నాయకుడు బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు గ్రామం నిట్టూరు ఆదిరెడ్డి భార్య ఎన్.ఆదిలక్ష్మి, కొడుకు ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డిని అనంతపురంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని నియోజకవర్గ వైస్సార్సీపీ నాయకులు ఎం. వీరాంజనేయులు, ఆలూరు సాంబశివారెడ్డిలు బుధవారం పరామర్శించారు. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. వైఎస్ఆర్సిపి అన్నీ విధాలుగా అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. నియోజకవర్గంలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు అధైర్య పడకండని పార్టీ అన్నీ విధాలుగా అండగా ఉంటుందన్నారు.కొద్దిరోజుల క్రితం కొర్రపాడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు మారణాయుధాలతో విచక్షణ రహితంగా గాయపరిచిన విషయం తెలిసిందే గొడవకుగల కారణాలు అదే గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్లో దోమల నివారణ చర్యలు

విశాలాంధ్ర–తాడిపత్రి: పెద్దపప్పూరు మండలంలోని జూటూరు గ్రామం వద్ద ఉన్న కస్తూరిభా గాంధీ విద్యాలయ హాస్టల్, బాలికల హాస్టల్, పప్పూరు బాయ్స్ హాస్టల్ లో బుధవారం మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఇండోర్ రీసెడ్యుఅల్ స్ప్రెయింగ్ దోమల నివారణ చర్యలు చేపట్టారు.అలాగే దేవునిప్పలపాడు గ్రామంలో దోమ లార్వా నివారణకు కాల్వలలో బిటిఐ స్ప్రెయింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆహారం తినే సమయంలో చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. వారానికి ఒకసారి ఇంటిలో ఉన్న తొట్లను శుభ్రం చేసుకోవాలన్నారు. రాత్రి సమయాలలో వలలు కట్టుకొని నిద్రించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మారెమ్మ జాతరలో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె

విశాలాంధ్ర–కొత్తచెరువు: దేశంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆకాంక్షించారు. కొత్త చెరువు మండలం అప్పలవాండ్ల పల్లి లో జరిగిన మారెమ్మ గ్రామ జాతరకు ఆయన హాజరయ్యారు. మారెమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనించాలని మారెమ్మ దేవత ను మొక్కుకున్నారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధి వైపు అడుగులు పడాలని ఆయన ఆకాంక్షించారు. గత వైసిపి పాలనలో రాష్ట్ర అభివృద్ధి 50 ఏళ్లు వెనక్కి పోయిందని గుర్తు చేశారు. చంద్రన్న సారథ్యం లో పోలవరం, అమరావతి నిర్మాణం పూర్తి చేయడమే ఈ ప్రజల కోరిక అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవం రాష్ట్రానికి ,దేశానికి ఎంతో అవసరం అన్నారు. అందుకే దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి జరుగుతుందని భావించి ప్రజలు ఎంతో నమ్మకం, విశ్వాసంతో భారీ మెజార్టీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ బాధ్యత తో పనిచేయాలని ముఖ్యమంత్రి సూచన మేరకు అందరం ప్రజల కోసం పనిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామకృష్ణ, పట్టణ కన్వీనర్ వలిపీ శ్రీనివాసులు, టీడీపి మాజీ సర్పంచ్ కిష్టప్ప, బైరాపురం సర్పంచ్ రవికుమార్,టిడిపి నాయకులు కిరణ్ , రామ చంద్ర, నాగేంద్ర ,భక్త వాత్సల్య నాయుడు, బోయ రాజు, కేశప్ప, గాజుల చంద్ర, సురేష్ , వెంకటేష్, చలపతి, లోచర్ల పెద్దన్న, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారులకు భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం

విశాలాంధ్ర–పుట్టపర్తి : జాతీయ రహదారులకు భూములు కోల్పోయి అవార్డు పొందిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందజేయడానికి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లో భూ సేకరణ, రైల్వే పనులపై భూ సేకరణ రైతులకు పరిహారం లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, నేషనల్ హైవే అధికారి గిడ్డయ్య, ఆర్డీవోలు వెంకట శివ సాయి రెడ్డి, భాగ్యరేఖ, ఏపీఐఐసీ అధికారి సహిన సోనీ సంబంధిత తాసిల్దారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జాతీయ రహదారుల విస్తరణ కొరకు బి.కొత్తపల్లి, గోరంట్లలో భూ సేకరణ జరిగిందని నష్టపరిహారం చెల్లింపుల కోసం అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 11.04 కోట్లు పరిహారం పంపిణీకి సిద్ధంగా ఉండాలన్నారు. ముదిగుబ్బ నుంచి పుట్టపర్తి నాలుగు లైన్ల విస్తరణ, పుట్టపర్తి నుంచి కోడూరు వరకు భూములు నష్టపోయిన నిర్వాసితులకు పరిహారం అందించడం జరుగుతుందని జెసి పేర్కొన్నారు. బుక్కపట్నం, పుట్టపర్తి, గోరంట్ల మండలాల్లో అలాగే పెనుకొండ డివిజన్ లో చిలమత్తూరు మండలాల్లోని రైతులకు పరిహారం ఇవ్వాల్సి ఉందన్నారు. ప్రతివారం పరిహారం పంపిణీ పై ప్రత్యేక సమీక్ష జరుగుతుందన్నారు. కోర్టుల లో ఉన్న కేసులకు కౌంటర్ వేయాలన్నారు. ఆయా మండలాల పరిధిలోని అధికారులు పరిహారం పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరువు, నల్లమాడ, హిందూపురం, తలుపుల, చిలమత్తూరు, ఓడిసి, కదిరి, మండలాల తాసిల్దారులు పాల్గొన్నారు.

ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుమంత్ ఆదోని

విశాలాంధ్ర–ఉరవకొండ: రోడ్డు ప్రమాదాలు ఇంధనం పొదుపుపై జిల్లాలో 240 మంది డ్రైవర్లకు శిక్షణ ఇస్తున్నట్లు ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుమంత్ ఆదోని తెలిపారు. బుధవారం ఆయన ఉరవకొండ ఆర్టీసీ డిపోను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో కారుణ్య నియామకుల కింద 89 మందిని నియమించడం జరిగిందన్నారు జిల్లాకు ప్రస్తుతం 31కొత్త బస్సులు మంజూరు అయ్యాయని మరో 40 బస్సులకు కూడా ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఏడు డిపోలు పరిధిలో 491 బస్సులు ప్రస్తుతం నడుస్తున్నట్లు తెలిపారు ఉరవకొండ,గుంతకల్లు డిపోలకు సంబంధించి గ్యారేజీ యాడ్సులు మంజూరయ్యాయిని త్వరలోనే పనులు మొదలవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఉరవకొండ డిపో మేనేజర్ బాలాజీ దయాల్ పాల్గొన్నారు.

జాతీయ రెడ్ క్రాస్ సంస్థ అధ్యక్షునికి ఘన సన్మానం

విశాలాంధ్ర–పెనుకొండ: జాతీయ రెడ్ క్రాస్ సంస్థ సత్యసాయి జిల్లా చైర్మన్ గా జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు జి ఎం శేఖర్ రెండోసారి ఎన్నికైన సందర్భంగా పెనుకొండలో నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ శేఖర్ రెడ్ క్రాస్ సంస్థకు సేవలు చేయడం వలన రెండోసారి ఎన్నుకోవడం శుభపరిణామం అని అలాగే దేశ సేవ కోసం పనిచేస్తున్న వారిని సన్మానించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో రామాంజనేయులు, రవి, సోమశేఖర్, బండారు నాగప్ప, హనుమంతు యాదవ్ ,బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సవితను కలసిన రమా పావని రాయల్

విశాలాంధ్ర–గోరంట్ల: బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవితమ్మని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు (మాజీ) గ్రామాభ్యుదయ మహిళా మండలి వ్యవస్థాపక అధ్యక్షురాలు, అడ్వకేట్ రమా పావని రాయల్ మర్యాద పూర్వకంగా కలిశారు, పెనుగొండ ఆర్ అండ్ బీ బంగ్లా నందు సవితమ్మ ని కలిసి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు గా అధికార భాద్యతలు చేపట్టిన శుభ సందర్భముగా హార్దిక శుభాకాంక్షలు తెలిపారు, తన పుట్టినరోజు సందర్భంగా సవితమ్మను కలవడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు.

పార్టీ నాయకులతో సమావేశమైన మంత్రి సవిత

విశాలాంధ్ర–పెనుకొండ: పెనుకొండ పట్టణం లోని రహదారులు భవనాల అతిథి గృహం నందు బుధవారం బలహీన వర్గాల సంక్షేమ శాఖ మంత్రి జౌలీ చేనేత శాఖ మంత్రి సవిత అతిథి గ్రామం నందు సోమందేపల్లి మండలం తుంగొడు పంచాయతీ, గుడిపల్లి పంచాయితీ, నాగినాయన చెరువు పంచాయతీ, సోమందేపల్లి పంచాయతీ, మాగే చెరువు పంచాయతీ, చాలకురు పంచాయతీ, వెలిదడకల పంచాయతీ, నడింపల్లి పంచాయతీ నాయకులతో సమావేశమై పలు విషయాలపై చర్చించి పలు సమస్యలపై పరిష్కార మార్గాన్ని చూపించారు. నాయకులు కార్యకర్తలు మండల వ్యాప్తంగా ఎటువంటి విభేదాలు లేకుండా సరిచూసుకోవాలని అందరికీ ఆమోదయోగంగా పరిష్కార మార్గం చేశారు.

వీధి దీపాలు లేక అంధకారం..ఇబ్బందుల్లో పాదచారులు

పట్టించుకోని మున్సిపల్ అధికారులు

విశాలాంధ్ర–పుట్టపర్తి: పుట్టపర్తి నుంచి వివిధ పట్టణాలకు నగరాలకు వెళ్లే వాహనాలు పాఠశాలలు ద్విచక్ర వాహన దారులు రహదారి లో వీధి దీపాలు వెలగనందున రాత్రిపూట అంధకారం అలుముకుంటోంది. సుమారు ఒక ఏడాది నుంచి వీధి దీపాలు పునరుద్ధించకుండా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. గత ఏడాది ఐమాక్స్ లైట్ స్తంభానికి కారు ఢీకొనడంతో స్తంభం ఇప్పుడు మున్సిపల్ అధికారులు స్తంభాన్ని కానీ వీధి దీపాలు వెలిగించడం మర్చిపోయారు.ఆర్వి జానకి రామయ్య ఘాట్ నుంచి పెట్రోల్ బంక్ వరకు రాత్రి సమయంలో కారు చీకటి అలుముకుంటోంది. వాహనదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిలో ఐమాక్స్ లైట్లు వేశారా తప్ప అవి చెడిపోతే తిరిగి లైట్లు వేద్దామన్న ఆలోచన అధికారులకు రాలేదు. అంతేకాక ఆ రహదారిలోనే ప్రతి పౌర్ణమి రోజు సత్యసాయి భక్తులు బాబా చిత్రపటాన్ని ఉంచిన ప్రత్యేక రథాన్ని లాగుతూ పెట్రోల్ బంక్ నుంచి కమ్మవారి పల్లి చింతతోపు మీదుగా తిరిగి పుట్టపర్తికి శ్రీగిరి ప్రదక్షిణ ద్వారా చేరుకుంటారు. వీధిలైట్లు లేనందున వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సత్యసాయి బాబా జన్మదినం సందర్భంగా పట్టణమంతా వీధి దీపాలు వెలుగుతుంటే ఈరహదారి మాత్రం చీకట్లు కమ్ముకున్నాయి. సత్యసాయిబాబా జన్మదినం సందర్భంగా దేశవిదేశాల నుంచి సత్య సాయి భక్తులు పుట్టపర్తికి వస్తుంటారని కానీ ప్రధాన రహదారి అంధకారంలో ఉండడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఎమ్మెల్యే ఎంఎస్ రాజుకు ఘనస్వాగతం పలికిన బీజేపీ నాయకులు

విశాలాంధ్ర–అగళి: మడకశిర నియోజక వర్గంఎమ్మెల్యేగా అసెంబ్లీ లో ప్రమాణ స్వీకారం చేసి మొట్టమొదటి సారి గా మడకశిర నియోజక వర్గానికి విచ్చేసిన ఎం ఎస్.రాజుకు కిసాన్ మోర్చా చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు తోపాటు మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి ని శాలువాలతో ఘనంగా సత్కరించి జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో టిడిపి బిజెపి జనసేన నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఎస్ చంద్రశేఖర్, అసెంబ్లీ కన్వీనర్ హనుమంతప్ప, కిసాన్ మోర్చా అసెంబ్లీ ఇంచార్జ్ డాక్టర్ కె ఆర్ వి గుప్తా, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు దొడ్డ రంగే గౌడ్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి విక్టోరియా రాణి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెలవాయి నాగరాజు, కిసాన్ మోర్చా జిల్లా మార్కెట్ కన్వీనర్ సుబ్బరాయుడు, ఆగలి, మడకశిర కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు రవీంద్ర, మెలవాయి నారాయణప్ప, నరసింహప్ప, నారాయణ, మడకశిర, నియోజకవర్గ ప్రజలు, వేలాదిగా తరలివచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రేణులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు

విశాలాంధ్ర–రాయదుర్గం: గత వైసీపీ ప్రభుత్వ హయాంలో దర్జాగా ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని బీఎస్పీ స్టేట్ సెక్రటరీ చిందనూరు నాగరాజు పేర్కొన్నారు. బుధవారం పట్టంలోని మున్సిపల్ కమిషనర్ ను కలిసి కబ్జా విషయంపై ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మట్లాడుతూ రాయదుర్గం పట్టణంలో మున్సిపల్ పరిధిలో గల స్థలాలు మరియు ప్రభుత్వ లే అవుట్ లలో నాయకులు గౌడ లేవుట్, మల్లాపురం లేవుట్, ఆంజనేయ లేవుట్, బీటీపీ లేఔట్ లల్లో సంబంధిత అధికారులతో కుమ్మక్కై గతంలోని వైసీపీ నాయకులు అధికార పార్టీ ముఖ్యనేత అండతో ఇష్టానుసారంగా రెచ్చిపోయి కబ్జాలు చేసి ప్రయివేటు వ్యక్తులకు అమ్మి కోట్ల రూపాయలు దండుకున్నట్లు ఆయన కమిషనర్ కు తెలిపామన్నారు. అధికారులు దీనిపై సమగ్రవిచారణ జరిపి ప్రజలకు న్యాయం చేసేవిధంగా చూడాలని, లేకపోతే కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా చెప్పడతామని ఆయన తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కిషోర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో గాని ప్రభుత్వ లేఔట్లలో గాని, అన్యాక్రాంతానికి గురైన స్థలాలను లిస్ట్ అవుట్ చేసి కబ్జాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు చెవడతామని వారు తెలిపారు.

సెంట్రల్ యూనివర్శిటీలో పచ్చదనం అభివృద్ధికి చర్యలు

విశాలాంధ్ర–అనంతపురం: తోటల పెంపకం మరియు పచ్చదనం కోసం బుధవారం జిల్లాలో నూతనంగా నిర్మించిన సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్‌ను జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్ పరిశీలించారు. సెంట్రల్ యూనివర్సిటీ కొత్త క్యాంపస్‌లో అటవీ శాఖ సహకారంతో గ్రీనరీని అభివృద్ధి చేస్తోంది. ఈ సందర్భంగా డీఎఫ్‌వో మాట్లాడుతూ అటవీశాఖ నర్సరీల నుంచి మొక్కలు అందజేసి, సెంట్రల్ యూనివర్సిటీ ఆవరణను పచ్చగా మార్చేందుకు సాంకేతిక మార్గనిర్దేశం చేసి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థులు మరియు సందర్శకులకు సానుకూల వాతావరణాన్ని అందించడానికి క్యాంపస్‌లో గ్రీన్ కవర్‌ను అభివృద్ధి చేయడం మరియు జీవవైవిధ్యాన్ని మెరుగుపరచడం సెంట్రల్ యూనివర్శిటీలోని తోటల ప్రధాన లక్ష్యం అని ఆయన తెలియజేశారు. స్థానిక జాతులపై దృష్టి సారించాలని, సైంటిఫిక్ ప్లాంటేషన్ చేపట్టాలని యూనివర్సిటీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్లు, సీపీడబ్ల్యూడీ సిబ్బంది, సామాజిక అటవీశాఖ రేంజ్ అధికారి పాల్గొన్నారు.